కథ

# ది రియల్ కిల్లర్

పి. సంపత్ కుమార్



**దీపావళి కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ**

రాత్రి ఒంటిగంట దాటుతోంది. గోదావరి ఒడ్డును ఆనుకుని ఉన్న పుంతదారిలో సరదాగా కబుర్లు చెప్పుకుంటూ సైకిళ్లు తొక్కుకుంటూ వెళుతున్నారు ఆరుగురు యువకులు. వారు చేరవలసిన 'తాళ్లపాడి' గ్రామం ఇంకా పదికిలోమీటర్లు ఉంది. వాళ్లంతా రాజమండ్రిలో సినిమా చూసి వస్తున్నారు.

ఇంతలో వారికి ఒకచోట కొంత వెలుగు కనిపించింది. ఏదో ఉత్సవం జరుగుతున్నట్టుగా కోలాహలంగా ఉంది. ఆ యువకులు ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. ఆ ఉత్సవం జరుగుతున్న దిశగా తమ సైకిళ్లను పోనిచ్చారు. ఆ వెలుగులో వారికి ఒక 'యానాది గుంపు' కనిపించింది. వారంతా ఆనందంగా, ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ, కేరింతలు కొడుతున్నారు. ఆ నృత్యాన్ని చూస్తూ ఆగిపోయారు ఆ యువకులు.

"ఒరేయ్, అటు చూడండ్రా, ఆ కుర్రాడు కర్ర ఎంత బాగా తిప్పుతున్నాడో" అంటూ అరిచాడు ఒక యువకుడు.

అప్పుడు గమనించింది ఆ యానాదిగుంపు ఈ యువకులను. సరిగ్గా అప్పుడు జరిగింది ఒక ఊహించని సంఘటన. ఉన్నట్టుండి ఒక్కసారిగా మాయమయ్యింది ఆ యానాదిగుంపు. ఆ ప్రదేశం అంతా ఒక్కసారిగా చీకటి అలముకుంది. భయకంరమైన నిశ్శబ్దం. ఒక్కసారిగా వెన్నులోంచి భయం పుట్టుకొచ్చింది వారికి. జరిగింది ఏమిటో వారికి అర్థమయ్యేసరికి రెండు నిమిషాలు పట్టింది. అంతలోనే వాళ్లు ధైర్యం తెచ్చుకున్నారు. ఒకరినొకరు ధైర్యం చెప్పుకుంటూ వారు తమ సైకిళ్లమీద ప్రయాణం కొనసాగించారు. ఆ యానాదిగుంపు మామూలు మనుషులు కాదు, 'కొరివిదయ్యాలు' అన్న నిర్ణయానికి వచ్చిన తరువాత.

"ఇది జరిగి సుమారు 50 ఏళ్లు దాటుతోంది. ఆ రోజుల్లో అలాంటి అనుభవాలు మాకు చాలా జరిగాయి. కానీ మేము వేటికీ భయపడేవాళ్లం కాదు" అంటూ చెప్పడం ముగించారు విశ్వనాథం. ఆయన చుట్టూ కూర్చున్న వున్న 20మంది అమ్మాయిలు చాలా ఆసక్తిగా వింటున్నారు. అది ఆ నగరంలోనే పేరున్న మంచి లేడీస్ హాస్టల్. ఆ హాస్టల్‌ని గత 20 సంవత్సరాలుగా నడుపుతున్నాడు విశ్వనాథం. 'కొరివిదయ్యాల' అనుభవం పొందిన యువకులలో ఆయన ఒకడు.

"ఏంటమ్మా ఆలోచిస్తున్నావు?" అడిగాడు విశ్వనాథం రజనిని. రజని జర్నలిజంలో డిప్లొమా చేస్తోంది. మూఢనమ్మకాలు, దయ్యాలు లాంటివి ఆమె నమ్మదు. చాలా చురుకైన పిల్ల. అందరితో సరదాగా ఉంటుంది.

"ఏంలేదు అంకుల్. మీరు చెప్పే దాంట్లో నిజం ఎంత ఉందా అని"

"అంటే నేను అబద్ధం చెపుతున్నానా?" నవ్వుతూ అడిగాడు విశ్వనాథం.

"కావచ్చు. ఎందుకంటే దయ్యాలు, భూతాలు ఇదంతా ఒక భ్రమ. నిజానికి అలాంటివి లేవు" నిర్భయంగా చెప్పింది ఆమె.

"ప్చ్. ఈ కాలంలో వీటిని ఎవరూ నమ్మరు. ఇప్పటికీ దయ్యాలు ఉన్నాయని నా నమ్మకం. అయితే అవి మనుషుల మధ్య తిరగవు"

"అంటే మనుషులు లేని చోట అవి కనబడతాయి కదా! అలాగయితే నేను వాటిని చూడాలి. నిజంగా దయ్యాలు వుంటే నాకు కనిపించి తీరాలి. రాబోయే అమావాస్యరోజు అంటే ఇవాళ్టి నుండి కరెక్ట్‌గా నెలరోజుల తర్వాత నేను బరియల్ గ్రౌండ్‌కు వెళతాను. రాత్రంతా ఆ శ్మశానంలో తిరిగి దయ్యాలు లేవని ప్రూవ్ చేస్తాను" ఆవేశంగా అంది ఆమె.

"నీవు అనవసరంగా ఆవేశపడుతున్నావు రజనీ. ఒకవేళ నీవు దయ్యాన్ని చూసి భయపడటం జరిగితే, ఆ దయ్యం నిన్ను అంత తేలికగా వదలదు. నీవు ఒక ఆడపిల్లవు. దయ్యం కనబడితే ధైర్యంగా ఉండటం నీవల్ల కాదు. దయచేసి పంతాలకు పోవద్దు. బుద్ధిగా చదువుకో"

"లేదు. అంకుల్. ఇట్స్ మై ఛాలెంజ్" అంటూ వెళ్లిపోయింది రజని. ఆమె చిన్నపిల్ల మనస్తత్వానికి నవ్వుకుంటూ లోనికి వెళ్లిపోయాడాయన.

000

ప్రియాంక గార్డెన్ రెస్టారెంట్. ఓ టేబుల్ దగ్గర ఒక జంట కూర్చుని ఉంది. ఆ యువకుడికి సుమారు ఇరవైఏడు సంవత్సరాలు ఉంటాయి. చూడటానికి చాలా హ్యాండ్‌సమ్‌గా ఉన్నాడు. ఆ యువతికి 25 సంవత్సరాల వయసు ఉంటుంది. చూడటానికి అప్సరసలాగా ఉంది. వాళ్లిద్దరూ కూల్‌డ్రింక్ సిప్ చేస్తూ ఏదో మాట్లాడుకుంటున్నారు. ఇంతలో ఒక అమ్మాయి అటువైపు రావటం ఆ యువకుడి కంటపడింది.

'వావ్! వాట్ ఎ బ్యూటీ. సో క్యూట్' అప్రయత్నంగా వెలువడ్డాయి అతని నోటి నుండి ఆ మాటలు.

ఆ యువతి తమ వైపే రావటం అతనికి ఇంకా ఆశ్చర్యం కలిగించింది. ఆ యువతి వేరెవరో కాదు రజని.

తిన్నగా ఆ టేబుల్ దగ్గరకి వచ్చి "హాయ్! శ్రావ్య! లేటయ్యిందా? అయాం సారీ" అంది. ఆమె నిజంగానే లేట్‌గా వచ్చింది.

"నో...నో...అలాంటిందేం లేదు. కమాన్" అంటూ ఇన్వైట్ చేసింది శ్రావ్య. శ్రావ్య, రజని ఇద్దరూ రూమ్‌మేట్స్, మంచి ఫ్రెండ్స్ కూడా.

"మీట్ మిస్టర్ దీపక్... మై ఫ్రెండ్" ఆ యువకుణ్ణి పరిచయం చేసింది. "హలో, ఐ యామ్ రజని" అంటూ తనని తాను పరిచయం చేసుకుంది రజని.

"హలో" తడబడ్డాడు దీపక్. అతను ఇంకా ఆశ్చర్యం నుంచి తేరుకోలేదు. "అవునూ, మీ పేరు ఏమిటి అన్నారు?" అడిగాడు దీపక్.

"రజని" చెప్పింది ఆమె. ఆ ప్రశ్న ఎందుకు వేశాడో తెలియక.

"రజనీనా" పెదవి విరిచాడు దీపక్.

"ఏం? నా పేరు బాగోలేదా?" ఒకింత కోపంగా అడిగింది రజని.

"నో, నో. పేరు చాలా బాగుంది"

"అంటే నేను బాగోలేదా?"

"అయ్యో. మీరు చాలా బాగున్నారు. కానీ..."

"ఆ! కానీ"

"పేరుబాగుంది. మీరు చాలా చాలా బాగున్నారు. కానీ ఆ పేరు మీకు బాగాలేదు"

"ఏం ఎందుకని?" ఎదురు ప్రశ్నించింది రజని.

"రజని అంటే అర్థం తెలుసా మీకు"

"తెలీదు"

"రజని అంటే రాత్రి. చీకటి అని అర్థం. తెల్లని పాలరాతిశిల్పంలా ఉన్న మీకు ఆ నల్లని పేరు ఏం బాగుంది చెప్పండి. ఏ చంద్రకళో, రాజహంసో అని పెట్టి ఉంటే బాగుండేది" బుద్ధిగా చెప్పాడు దీపక్.

"మీరు పేర్లు, వాటి అర్థాలు అన్న టాపిక్ మీద రీసెర్చ్ చేస్తున్నారా"

"ఇంతకు ముందు లేదు. కానీ మీలాంటి అందగత్తెను చూశాక దేనిమీదైనా నేను రీసెర్చ్ చేయగలను' కొంటెగా ఆమె వంక చూస్తూ అన్నాడు.

ఆ మాటకు ఆమె సీరియస్‌గా ముఖం తిప్పుకుంది. కానీ ఆమె బుగ్గ సిగ్గుతో ఎరుపెక్కడం అతని దృష్టి దాటిపోలేదు.


"దీపక్ లీవ్ దట్ టాపిక్" వారించింది శ్రావ్య.

"ఓ.కే. అయాం సారీ" అంటూ బేరర్‌ని పిలిచాడు దీపక్.

000

"రజనీ. నిన్న నీవు అనవసరంగా ఆవేశపడినట్టు ఉన్నావు. ఒంటరిగా బరియల్ గ్రౌండ్‌కి వెళ్లటం అంటే మాటలు కాదు. పైగా

## రక్తంలోని 'బ్లాక్'లను ఆపే పళ్లు, కూరలు



విటమిన్-సి, పీచు గల పళ్లు, కూరగాయలు బ్లడ్ బ్లాక్స్‌ను ఆపగలుగుతాయి. పైగా వాటిని కరిగించి రక్తప్రసరణ సాఫీగా జరిగేందుకూ తోడ్పడతాయి. ఇటీవల కొందరికి పళ్లూ, తాజా కూరలూ ఇచ్చి ప్రయోగాలు చేశారట. బాగా పళ్లూ, కూరలూ తీసుకున్న వారిలో ఈ బ్లడ్ బ్లాక్స్ కరిగిపోయి రక్తప్రసరణ సాఫీగా జరిగిందట. తక్కువ తీసుకున్నవారికి ఆలస్యంగా జరిగిందట. ఇలా జరిగేందుకు కారణమయ్యే రక్తంలోని ప్లేట్‌లెట్లు కలిసిపోవటాన్ని కూడా పళ్లు, కూరగాయల సేవనం ఆపుతుందట. శాకాహారులు రోజూ తాజా కూరలూ, పళ్లూ తీసుకుంటుంటారు కనుక, వారికి ఇటువంటి సమస్యలు రావు. మాంసాహారుల్లో కనిపించే శరీరం బరువు, కొలెస్ట్రాల్ పెరుగుదల శాకాహారుల్లో కనిపించవు.

ఎన్.

అమావాస్య రోజు"

"స్టూపిడ్. నాన్సెన్స్! నీవు కూడా అందరిలాగా మాట్లాడుతున్నావు. జర్నలిస్ట్‌కి కావలసినది ధైర్యం తెగువ. అంతేగానీ పిరికితనం కాదు"

"కానీ మానవాతీత శక్తులు ముందు అవి పనిచెయ్యవు"

"చూడు శ్రావ్య! ఈ ప్రపంచంలో మనిషికన్నా భయంకరమైన ప్రాణి కానీ, శక్తి కానీ లేదు. ఇంక మాట్లాడకుండా పడుకో" అంటూ లైట్‌ఆఫ్ చేసింది రజని.

000

'రజనీ, వాట్ ఎ బ్యూటీ, ఐ వాంట్ హెర్. ఆమె నా సొంతం కావాలి. కమాన్, శ్రావ్య, ఏదైనా ఐడియా చెప్పు. ఎలాగైనా ఆమెను నేను పెళ్లి చేసుకోవాలి. ప్లీజ్, ఈ ఒక్క హెల్ప్ చెయ్యిచాలు" శ్రావ్యను దీనంగా బతిమిలాడుతున్నాడు దీపక్.

"దీపక్. ఈ మాట ఈ నెలరోజులలో ఒక వెయ్యిసార్లు చెప్పావ్. కానీ నేను ఏం చేయగలను. ఎందుకో రజనికి నీ మీద మంచి అభిప్రాయం కలగలేదు. నీ గురించి టాపిక్ వస్తే కట్ చేయడానికే ఆమె ఇష్టపడుతోంది. ఆమెను పెళ్లి చేసుకోవడం అంత సులభం కాదు" అంది శ్రావ్య.

"నో శ్రావ్య. నేను అనుకున్నది ఎంత కష్టమైనా పొందటం నాకు చిన్నప్పటి నుండి అలవాటు. నా తల్లిదండ్రులు కూడా నన్ను అలాగే పెంచారు. ఎంత కష్టమైనా సరే. నేను రజనిని పొందుతాను. రజనిని నేను పొందలేనంటే దానికి ఒకటే కారణం ఉండాలి. అది నేను చచ్చిపోవటం లేదా రజని చచ్చిపోవటం" అంటూ సీరియస్‌గా అక్కడినుండి వెళ్లిపోయాడు దీపక్.

000

రాత్రి పన్నెండుగంటలు కావొస్తోంది. నల్లని కాటుకలా పరుచుకుని ఉంది చీకటి. ఆ రోజు అమావాస్య. చేసిన ఛాలెంజ్ ప్రకారం శ్మశానికి బయలుదేరింది రజని. ఊరి చివర ఉన్న ఆ శ్మశానానికి తన మోపెడ్ మీద బయలుదేరింది. పదిహేను కిలోమీటర్లు దూరం ప్రయాణం చేశాక శ్మశానం చేరుకుంది ఆమె. శ్మశానికి మొదట్లో బండి ఆపి, ఒక పొద పక్కగా పార్క్ చేసింది. తనిని ఎవరూ ఫాలో అవటంలేదని నిర్ణయించుకుని, బ్యాటరీ లైట్‌ని ఆన్ చేసి ముందుకు నడవసాగింది.

శ్మశానం మధ్యలో ఉన్న పెద్ద మర్రి చెట్టు. జడలు విరబోసుకున్నట్లుగా ఉన్న దాని ఊడలు. ఆ చీకటిలో చూడటానికి చాలా భయంకరంగా కనిపిస్తున్నాయి. దూరంనుంచి నక్కల ఊళలు వినబడుతున్నాయి. చల్లని గాలి వీస్తోంది. అయితే ఆ గాలి శవం కాలుతున్న వాసనను మోసుకువస్తోంది. అంతా నిశ్శబ్దం. ఇంతలో ఎక్కడ నుంచి వచ్చిందో, ఒక తీతువు పిట్ట భయంకరంగా అరుచుకుంటూ ఆమె నెత్తిమీద నుంచి ఎగురుతూ వెళ్లింది. ఒక్కసారి తుళ్లిపడింది ఆమె. ఆ వాతావరణం ఆమెకు భయాన్ని కలిగిస్తోంది. తను తప్పు చేశానేమో అన్న భావన ఆమెలో మొదటిసారి కలిగింది. కానీ ఆమెలో ఉన్న ఉత్సాహం ఆ భావనను ఓడించింది. ఆమె మొండిగా ముందుకు సాగింది. శవాలు కాలుతున్న వాసన, ఆమెకు కడుపులో తిప్పుతున్నట్లుగా ఉంది.

'టప్' తన కాలికి ఏదో తగలటంతో బ్యాటరీ నేలమీదకి ఫోకస్ చేసింది. ఆ దృశ్యం చూసి ఒక్కసారిగా జడుసుకుంది ఆమె. ఆమె తన్నిన తన్నుకు ఫుట్‌బాల్‌లా ముందుకు వెళ్లిన 'పుర్రె' ఆమెను చూసి నవ్వుతున్నట్టుగా ఉంది. ఆమెకి ఒళ్లంతా భయంతో చెమటలు పడుతోంది. అయినా ఆమె అడుగులు ముందుకి సాగుతూనే ఉన్నాయి.

ఇంతలో 'బుస్'మన్న శబ్దం విన్న ఆమె చాలా షార్ప్‌గా రియాక్టయింది. వెంటనే తన కుడివైపు లైట్ ఫోకస్ చేసింది. కాటు వేయటానికి సిద్ధంగా ఉన్న 'కాలనాగు' పడగెత్తి చూస్తోంది. అప్రయత్నంగా అడుగులు వెనక్కి వేసింది రజని.

అలా వెనక్కి నడుస్తున్న ఆమె వీపుకి ఏదో తగలటంతో ఉలిక్కిపాటుగా వెనక్కి తిరిగి చూసింది ఆమె. ఆ ఆకారాన్ని చూసి భయంతో 'కెవ్వున' అరిచి, స్పృహ కోల్పోయింది ఆమె.

000

తిరిగి మెలకువ వచ్చేసరికి హాస్టల్లో తన బెడ్‌మీద ఉంది రజని. ఆమె చుట్టూ తన హాస్టల్‌మేట్స్, విశ్వనాథం మూగి ఉన్నారు.

"ఎలా ఉందమ్మా, అసలేం ఏమయింది" అడిగాడు విశ్వనాథం.

జరిగిందంతా గుర్తుతెచ్చుకుని చెప్పింది రజని. తను చూసిన ఆకారాన్ని గుర్తుతెచ్చుకుంటేనే ఒళ్లు జలదరిస్తోంది. భయంకరమైన ముఖం. క్రూరమైన నవ్వు. పొడుచుకువచ్చిన కోరలు. నెత్తిమీద చిన్న వెలుగు. కాగడా ఆకారంలో ఉంది.

"అసలు నన్నుఇక్కడికి ఎవరు తీసుకొచ్చారు" సడన్‌గా అడిగింది రజని. "అదే మాకు అర్థం కావటం లేదు. ఎవరో నిన్ను మన హాస్టల్ గేట్ ముందు పడేసి వెళ్లారు. నీబైక్ కూడా నీ పక్కనే పడేసి వుంది. ఎవరో ఆ పుణ్యాత్ములు"

అదిరిపడింది రజని. "లేదంకుల్. అలా జరిగే అవకాశం చాలా తక్కువ. నేను శ్మశానం మధ్యకంటూ నడిచాను. అసలు నేను బైక్ తీసుకెళ్లిన సంగతి ఎవరికీ తెలిసే అవకాశం లేదు. ఆ ఏరియాలో ఎవరూ లేరు. పైగా నేను, నా హ్యాండ్‌బాగ్ కూడా తీసుకెళ్లలేదు. కాబట్టి నా అడ్రస్ తెలిసే అవకాశం ఎవరికీ లేదు"

"నీ డ్రైవింగ్ లైసెన్స్‌లో అడ్రస్ ఉంటుందిగా" ఎవరో క్లూ ఇచ్చారు.

"ప్చ్... ఆ ఛాన్స్ లేదు. ఆ లైసెన్స్ నేను వైజాగ్‌లో తీసుకున్నాను. అక్కడ అడ్రస్ మాత్రమే ఉంది దానిలో" అయోమయంగా చెప్పింది రజని.

"ఎవరైనా నిన్ను ఫాలో అయ్యారేమో!"

"నేను ఖచ్చితంగా చెప్పగలను. అలాంటిదేం జరగలేదు. నేను చాలా జాగ్రత్తగా అబ్జర్వ్ చేశాను. ఒకవేళ నన్ను ఎవరైనా ఫాలో అయినా, శ్మశానంలో నాకు కనిపించి తీరాలి. ఆ చీకటిలో ఎవరూ లైట్ లేకుండా నడవలేరు"

"అయినా హాస్టల్ దాకా తీసుకొచ్చి, గేట్ ముందర పడేసి వెళ్లడం" నళిని అంది.

## అమ్మ 'బ్రా'బోయ్!



ఇంత వరకూ మహిళలు వక్షస్సౌందర్యం కోసం కాస్మొటిక్ సర్జరీ లేదా సిలికాన్ ఇంప్లాంట్ చేయించుకుంటున్నారు. కానీ ఇప్పుడో కొత్త ఉపకరణం తయారైంది. దీన్ని జాకెట్టు లోపల రోజుకు కనీసం పది గంటల ప్రకారం, పది వారాలపాటు ధరించాలి. వాకూమ్ శక్తితో నడిచే 'బ్రావా' అనే పేరున్న ఈ సాధనంలో పెద్ద ఆకారం గల కటోరీల వంటి ప్లాస్టిక్ కప్పులు వుంటాయి. బ్రావాను ధరించాక, దాన్ని ఒక మిషన్‌కు జోడిస్తారు. ఆ మిషన్, కప్పుల లోపలి నుంచి గాలిని లాగి వాకూమ్‌ను సృష్టిస్తుంది. ఇట్లా లాగటం వల్ల కొత్త ఖాళీలు ఏర్పడి, వాటి వల్ల వక్షోజాలు ఉన్నతంగానూ, గుండ్రంగానూ కనిపిస్తాయి.

ఎన్.

## వెల్లుల్లితో కాన్సర్ చికిత్స



వెల్లుల్లి సేవనం వల్ల ఉదరంలోనూ, ఆసనంలోనూ కలిగే కాన్సర్‌ను నివారించుకోవచ్చునని అమెరికన్ వైద్యశాస్త్రజ్ఞుల పరిశోధనలు చెబుతున్నాయి. వెల్లుల్లి వల్ల కాన్సర్ వస్తుందన్న అనుమానం కూడా పది నుంచి యాభై శాతం వరకూ తగ్గుతుందట. వెల్లుల్లి మీద చేసిన పరిశోధనల వల్ల కడుపులోని కాన్సర్‌ను దాదాపు యాభై శాతం వరకూ రాకుండా చేసే అవకాశం వెల్లుల్లికే వుందట. వెల్లుల్లి సేవనానికి తోడుగా, స్థూలకాయం రాకుండా జాగ్రత్త తీసుకుంటే కాన్సర్ వచ్చే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయి. కొవ్వు గల పదార్థాలను తీసుకోవటం తగ్గించి, పీచు గల కూరలు, పళ్లు, దంపుడు బియ్యం వంటివి తినాలి. విటమిన్-సి, ఏ ఎక్కువగా వుండే ఆహారం తీసుకోవాలి. కాబేజీ, కాలీఫ్లవర్ కూడా కాన్సర్‌ను నివారించే గుణాలకు కలిగివున్నాయి కనుక వాటిని కూడా బాగా తీసుకోవాలి. కడుపులోని కాన్సర్‌కు ఫాస్ట్ ఫుడ్, చిరుతిళ్లు, అసిడిటీని పెంచే పచ్చళ్లు దోహదం చేస్తాయి కనుక వాటిని కూడా తీసుకోకూడదు.

ఎన్.

---

"అదే ఆలోచిస్తున్నా. దీని బట్టి ఒకటి అర్థమౌతోంది. నన్ను ఇక్కడికి తీసుకువచ్చిన వ్యక్తికి తన గురించి తెలియటం ఇష్టం లేదు. అందుకే నన్ను గేటు బైట వదిలేసి వెళ్లిపోయాడు. కానీ ఎవరు చేశారో అర్థం కావటం లేదు"

అంతా విన్న విశ్వనాథం ఒక నిట్టూర్పు విడిచాడు. తర్వాత మెల్లగా చెప్పాడు. "చూడమ్మా రజనీ. అనుభవంతో చెప్తున్నాను. నీవు చెప్పినదానినిబట్టి చూస్తే అది దయ్యం లాగే అనిపిస్తోంది. 'కొరిపి దయ్యాలకు' మనుషులను ఏడిపించడం చాలా సరదా. నీవు ఎంతైనా ఒక ఆడపిల్లవి. ఇలాంటి విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలి. నా అనుమానం ప్రకారం ఆ దయ్యం నిన్ను అంత తొందరగా వదలదు."

"ఏం?" నళిని అడిగింది.

"దయ్యాలను చూసినా జడవని వారిని అవి ఏమీ చెయ్యవు. కానీ ఒక్కసారి వాటికి మనం భయపడితే, అవి మనని అంత తొందరగా వదలవు" అన్నాడు.

అందరూ అక్కడినుంచి వెళ్లిపోయారు. తన ఓటమిని తలుచుకుంటుంటే తల కొట్టేసిన ట్టయ్యింది రజనికి. బాధగా కళ్లు మూసుకుందామె.

000

రెండు రోజుల తర్వాత తన రూమ్‌లో పడుకొని ఆలోచిస్తోంది రజని శ్మశానంలో తనకి జరిగిన అనుభవం గురించి. రాత్రి పదకొండు దాటింది సమయం. ఆమెకి ఆలోచిస్తున్న కొద్దీ పిచ్చి ఎక్కుతోంది. ఏమీ 'క్లూ' దొరకడం లేదు. 'ఒకవేళ విశ్వనాథం అంకుల్ చెప్పిందే కరెక్ట్ కావచ్చుగా" మొదటిసారిగా ఆ అనుమానం ఆమెలో ప్రవేశించింది. ఆమెలో దాగివున్న ఆడపిల్ల మనస్తత్వం, ఆమెలో ఉన్న జర్నలిస్ట్‌ను మొదటిసారిగా గెలిచింది. ఆమెకి ధైర్యం సన్నగిల్లుతోంది.

'టప్' కిటికీ దగ్గర ఏదో అలికిడి వినిపించింది. అంత నిశ్శబ్దంలో ఆ శబ్దం వినపడేసరికి ఆమెకు గుండె ఆగినంత పని అయ్యింది.

ఒక నిమిషం సందేహించింది. కానీ ధైర్యం తెచ్చుకుని నెమ్మదిగా కిటికీ తలుపు తీసి చూసింది. అంతే, భయంతో 'కెవ్వు'మని కేకపెట్టింది. ఎదురుగా అదే ఆకారాన్ని చూసి.

"ఏమయ్యింది?" కంగారుగా లేస్తూ అడిగింది శ్రావ్య.

"దయ్యం, దయ్యం" మొదటిసారిగా 'దయ్యం' అన్న పదం నోటివెంట వచ్చింది.

"ఏదీ? ఎక్కడ? నాకు ఏమీ కనిపించడం లేదే?" రజని చూపించిన వైపు చూస్తూ చెప్పింది శ్రావ్య.

ఇంతలో ఆ అరుపులకు విశ్వనాథం, మిగతా ఆడపిల్లలు పరిగెత్తుకుంటూ వచ్చారు. జరిగింది తెలుసుకున్న విశ్వనాథం బాధగా నిట్టూర్చాడు.

000

మరో పదిరోజులు గడిచాయి. ఆ పదిరోజుల్లో రజనికి 6,7 సార్లు దయ్యం అనుభవం అయింది. రజనికి తప్ప ఆ ఆకారం ఎవరికీ కనిపించడం లేదు. దానితో ఆమె 'దయ్యం' అన్న నిర్ణయానికి అందరూ వచ్చేశారు. రజనికి పిచ్చి ఎక్కినట్టుగా ఉంది. ఒక పక్క భయం. మరోపక్క బాధ, పైగా శ్రావ్య కూడా ఊరు వెళ్లింది. ఆ లోటు ఆమెను ఇంకా బాధపెడుతోంది.

000

రజనిని చూడాలన్న కోరిక దీపక్ అణచుకోలేకపోతున్నాడు. రాత్రి పదిన్నర గంటలకు తన బెడ్‌రూంలో ఆలోచిస్తూ అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు. చివరికి అప్పుడే రజనిని కలవాలని నిర్ణయించాడు. ఆ రాత్రిపూట హాస్టల్‌కు బయలుదేరాడు దీపక్.

000

ఉదయం పదిగంటలవుతోంది. తన బెడ్‌మీద పడుకొని ఆలోచిస్తూంది రజని. ఆమె మొహం అంతా పీక్కుపోయినట్టుంది. మునుపటి ఉత్సాహం మచ్చుకైనా కనిపించడం లేదు. దయ్యం బాధతో తల్లడిల్లుతున్న రజనికి, అంతకు ముందు రాత్రి దీపక్ చేసిన గొడవ ఇంకా బాధ కలిగిస్తోంది. 'నేను ప్రేమించకపోతే నన్ను చంపుతానని బెదిరిస్తాడా? ఇడియట్. వాడికి ఎంత ధైర్యం. అసలు ఇలాంటి వాడితో స్నేహం చేసినందుకు శ్రావ్యను అనాలి" అంటూ దీపక్‌ను కసిగా తిడుతోందామె. ఆ గొడవ వలన హాస్టల్లో తన పరువు పోయినట్టుగా ఫీల్ అవుతోంది.

000

అప్పుడప్పుడే తెల్లవారుతోంది. హాస్టల్ అంతా హడావిడిగా ఉంది. అందరి వదనాలలో కలవరం. జరిగిన విషయం తెలుసుకున్న విశ్వనాథం అక్కడికి వచ్చాడు. అప్పటిదాకా గుమ్మానికి అడ్డుగా నిలబడిన అమ్మాయిలు పక్కకు జరిగి ఆయనకు దారి ఇచ్చారు. కంగారుగా లోపలికొచ్చిన ఆయన అక్కడ దృశ్యాన్ని చూసి మ్రాన్పడిపోయాడు. ఆయన కళ్ల నిండా నీళ్లు నిండుకున్నాయి. ఎప్పుడూ తుళ్లుతూ, ఆనందంగా అందిరతో మంచిగా, కలివిడిగా ఉండే 'రజని' అచేతనంగా పడివుండటం ఆయన తట్టుకోలేకపోతున్నాడు. రజని ఇక తమ మధ్య లేదన్న విషయం ఎవరూ నమ్మలేకపోతున్నారు. ఆమె ఎందుకు చనిపోయిందో, ఎలా చనిపోయిందో అర్థంకాక అందరూ బిక్కమొహాలు వేసుకుని చూస్తున్నారు. రజని ముఖం చూస్తుంటే ఆమె చనిపోయేముందు చాలా భయపడిందని అర్థమవుతోంది.

ఇంతలో పోలీసులు వచ్చి ఫార్మాలటీస్ పూర్తి చేశారు. విశ్వనాథంకు ఇదంతా చికాకు కలిగిస్తోంది. ఈ గొడవ పెద్దదయితే తన హాస్టల్‌కున్న పేరు పాడవుతుందని ఆయన బాధ. అదీగాక రజని దయ్యం వలనే చనిపోయిందని ఆయన గట్టిగా నమ్ముతున్నాడు. అదే విషయం పోలీసులకు కూడా చెప్పాడు.

"మీకు ఎవరి మీదయినా అనుమానం ఉందా?" అడిగాడు ఇన్‌స్పెక్టర్ ధనుష్.


"లేదు. ఆమె చావుకి కారణం దయ్యం" అంటూ జరిగినదంతా చెప్పాడు.

"ఆమెకి శత్రువులు ఎవరయినా ఉన్నారా?"

# బాల్యం నుంచే చర్మరక్షణ

బాల్యం నుంచీ ఎండలో ఎక్కువగా వుండటం వల్ల కాన్సర్ వ్యాధి కలుగుతుందంటున్నారు విశేషజ్ఞులు. అంతే కాకుండా ఎండకు ఎక్కువగా ఎక్స్‌పోజ్ కావటం వల్ల వయసుకు ముందుగానే చర్మం ముడతలు పడుతుంది. అందువల్ల పిల్లలను అల్ట్రా వయొలెట్‌వి, బి కిరణాల నుంచి బాల్యం నుంచే కాపాడటం చాలా అవసరం. ఈ అల్ట్రా వయొలెట్‌వి కిరణాలు పిల్లల్లోని రోగనిరోధకశక్తిని తగ్గించేస్తాయి. కనుక సన్ స్క్రీన్ లోషన్లు వాడాలి. ఒక్కో సారి వీటి వల్ల కూడా తగినంత రక్షణ కలగదు. అందుకని లోషన్లతో పాటు గొడుగులను కూడా వాడాలి. ఎండ నుంచి చర్మాన్ని సంరక్షించుకునేందుకు పిల్లల ఆటవేళలను సాయంకాలం నాలుగు తరువాతే కేటాయించుకోనీయాలి. నూలు బట్టలతో శరీరం పూర్తిగా కప్పి వుండేలా చూడాలి. తప్పనిసరై ఎండలో వెళ్లవలసివస్తే కళ్లకు జోడు కూడా పెట్టాలి. ఎండ వల్ల శరీరానికే కాక కళ్లకు కూడా హాని కలుగుతుంది.

ఎస్.



"ఆమె చాలా మంచిపిల్ల. ఆమెకు ఎవరితోనూ శత్రుత్వం లేదు" హాస్టల్‌లో ఉన్న అమ్మాయిలంతా ఇంచుమించుగా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు.

రజని ఊపిరాడక చనిపోయిందని, అయితే చనిపోయేముందు ఆమె చూడకూడని భయంకర దృశ్యం ఏదో చూసిందని, ఆమె సుమారు రాత్రి రెండు గంటల ప్రాంతంలో చనిపోయిందని పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ వచ్చింది.

పదిరోజులయ్యింది.. కేసు ముందుకు సాగటం లేదు. అది దయ్యం చేసిన పనిగా అందరూ భావిస్తున్నారు. పత్రికల నుంచి ప్రభుత్వం మీద ఒత్తిడి పెరిగింది. ఈ ఆధునిక కాలంలో 'దయ్యాలు' ఏంటని పత్రికలు విమర్శించాయి. ఒత్తిడి ఎక్కువ అవడంతో కేసు 'స్పెషల్ బ్రాంచ్'కు అప్పగించడం జరిగింది.

000

"హలో సార్. ఐ యామ్ వివేక్, వివేక్ వర్ధన్... ఫ్రమ్ స్పెషల్ బ్రాంచ్. రజని కేసు గురించి మీతో మాట్లాడదామని వచ్చాను" ఠీవిగా చెప్పాడు వివేక్. రజని కేసులో ప్రభుత్వం అపాయింట్ చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్.

ఆ మాట వినగానే ముఖం చిట్లించాడు విశ్వనాథం. "ఏం చెప్పమంటారు. మేము చెప్పవలసినదంతా ఇంతకు ముందే చెప్పాం. ఇంక చెప్పడానికి ఏం లేదు"

ఆయన ముఖంలో విసుగు గమనించాడు వివేక్. "చూడండి, మీరు అలా అనుకోవడం సహజం. కానీ మేము మా పని చెయ్యాలి. దానికి మీ సహకారం చాలా అవసరం. అలాగయితేనే మేము హంతకుడిని పట్టుకోగలం"

"ఆమె హత్య చేయబడితేనే కదా? మీరు హంతకుడిని పట్టుకోగలిగేది"

"అంటే ఆమె హత్య చేయబడలేదని మీ అభిప్రాయమా. ఇది దయ్యం చేసిందంటారా"

"అని నా ఉద్దేశం కాదు. దయ్యాలు సాధారణంగా మనుషులను చంపవు. కానీ విపరీతంగా భయపెడతాయి. పిరికివాళ్లు చాలా తొందరగా భయపడి, ఒక్కొక్కసారి భయంతో చనిపోతారు. ఆ అవకాశాలు కూడా ఉన్నాయి"

"దయ్యాలు మీద మీరు రిసెర్చ్ చేశారా"

"అలాంటిదేం లేదు. కానీ నా యుక్తవయసులో ఇలాంటివి చాలా చూశాను"

"ఓకే. మీరన్నట్టే ఇది దయ్యం పనే అనుకుందాం. హాస్టల్‌లో ఇంతమంది అమ్మాయిలు ఉండగా, ఒక్క రజనిని మాత్రమే ఎందుకు భయపెట్టింది?"

"దానికి కారణం ఉంది" అంటూ రజని చేసిన ఛాలెంజ్ గురించి, తర్వాత దయ్యంతో ఆమె అనుభవాల గురించి వివరంగా చెప్పాడు విశ్వనాథం.

"ఓకే. మీ హాస్టల్‌లో ఉన్న అమ్మాయిలతో నేను మాట్లాడాలి. ఈ విషయంలో దయచేసి మీ సహకారం కావాలి" చెప్పాడు వివేక్.

"కానీ, దానివల్ల పెద్ద ప్రయోజనం ఉండదనుకుంటాను" అన్నాడు విశ్వనాథం.

"అది నిర్ణయించుకోవలసినది మేము" ఒకింత దర్పం కనబడింది వివేక్ కంఠంలో.

ఒక్కొక్క అమ్మాయిని పర్సనల్‌గా ఇంటర్వ్యూ చేయడం మొదలుపెట్టాడు వివేక్. కానీ ఫలితం కనబడలేదు. చివరకు శ్రావ్య వంతు వచ్చింది.

"మీరు, రజని ఎన్నాళ్లుగా ఫ్రెండ్స్"

"గత ఏడాదిగా. తను చాలా మంచిది. ఎవరినీ ఎప్పుడూ బాధపెట్టడం చూడలేదు"

"ఆమె చనిపోయిన రోజు మీకు అరుపులు ఏమీ వినబడలేదా?"

"సారీ, ఆ రోజు నేను ఊళ్లో లేను. నేను వచ్చేసరికి అంతా జరిగిపోయింది" ఏడుపు ఆపుకోవడానికి ప్రయత్నిస్తూ చెప్పింది శ్రావ్య.

"ఐ యామ్ సారీ, మిమ్మల్ని బాధపెట్టడం నా ఉద్దేశం కాదు. బట్ ఇట్స్ మై డ్యూటీ"

"ఇట్సాల్ రైట్" చెప్పింది శ్రావ్య.

"హాస్టల్‌లో అందరూ దయ్యం, దయ్యం అంటున్నారు"

"అవును. నిజమే. రజని చావుకి కారణం అదే. ఆ విషయంలో ఆమె చాలా భయపడింది. భయంతో పిచ్చిదానిలా తయారయ్యింది. ఆ దయ్యం వలన ఎప్పుడో తను చనిపోతానని, ఆమె నా దగ్గర చాలాసార్లు భయపడింది. హాయిగా సాగుతున్న మా లైఫ్‌లో అనుకోని సంఘటన ఇది. అంతా ఆమె చేజేతులా చేసుకున్నది"

"ఆ దయ్యాన్ని మీరు ఎప్పుడూ చూడలేదా?"

"లేదు. నేను, రజని ఒకే రూంలో ఉంటున్నా, ఆ దయ్యం నాకు ఎప్పుడూ కనిపించలేదు. నేను లేచేసరికి, దయ్యం మాయమైపోయేది"

"ఆ దయ్యం సుమారుగా ఎన్నిగంటలకు కనిపించేది?"

"రాత్రి పన్నెండు ప్రాంతంలో. ఆ టైమ్‌కి రజని సాధారణంగా మెలకువగానే ఉండేది. ఆమె రోజూ ఒంటిగంట దాటాకనే నిద్రపోతుంది. ఉదయం లేట్‌గా నిద్ర లేచేది. నాకు పదిగంటలకే నిద్రపోవటం అలవాటు. నేను ఎర్లీ మార్నింగ్ నిద్ర లేస్తాను"

"ఓకే. శ్రావ్య. యూ కెన్ గో" అంటూ లేచాడు వివేక్.

000

"మై ఐ కమిన్ సార్?"

"యస్ కమిన్" సిగరెట్‌ను యాష్‌ట్రేలో కుక్కుతూ చెప్పాడు వివేక్.

"నా పేరు నళిని, రజని హాస్టల్‌మేట్‌ని"

"ఐ నో, కూర్చోండి. నేను నిన్న హాస్టల్‌కి వచ్చినప్పుడు మిమ్మల్ని మీట్ అయ్యాను. నాకు గుర్తుంది. ఇంతకీ మీరు ఎందుకు వచ్చారు?"

అడిగాడు వివేక్.

"రజని కేసు గురించి"

"చెప్పండి" కుర్చీలో రిలాక్స్ అవుతూ అన్నాడు వివేక్.

"అందరూ అనుకుంటున్నట్టుగా రజని దయ్యం వలన చనిపోలేదు. ఆమెను చంపింది 'దీపక్'."

"దీపక్! ఎవరతను? ఇతను గురించి నాకు తెలియదే"

"దీపక్ శ్రావ్యకి మంచి ఫ్రెండ్. రజనికి కూడా అతనితో పరిచయం ఉంది. అతను రజనిని ఇష్టపడ్డాడు. కానీ రజనికి అతనంటే ఇష్టం లేదు. ఈ విషయంలో అతను హాస్టల్ కొచ్చి గొడవ చేశాడు. రజనిని చంపుతానని కూడా బెదిరించాడు. ఈ విషయం హాస్టల్‌లో అందరికీ తెలుసు"

"మరి నా దగ్గర ఎవరూ ఏమీ చెప్పలేదు. మీరు కూడా చెప్పలేదు కదా?"

"అవును సార్. విశ్వనాథం అంకుల్ చెప్పవద్దన్నారు. ఈ పోలీసు ఇన్వెస్టిగేషన్ అదీ ఆయనకి ఇష్టం లేదు"

"ఓకే. కానీ దీపక్ ఈ హత్య చేశాడనడానికి ఆధారం?"

"హత్య జరిగిన రాత్రి రెండుగంటలకు, దీపక్ మా హాస్టల్ గోడ దూకుతుండగా నేను చూశాను. స్ట్రీట్‌లైట్ వెలుగులో అతని ముఖం నాకు స్పష్టంగా కనబడింది" చాలా కాన్ఫిడెంట్‌గా చెప్పింది నళిని.

"మరి పోలీసులకు ఎందుకు చెప్పలేదు?"

"దీపక్ చాలా పలుకుబడి వున్న మనిషి. అందుకని భయపడ్డాను. అతను లోకల్ పోలీసులను ఈజీగా టెంప్ట్ చెయ్యగలడు"

"అతను ఎక్కడుంటాడు?"

"తెలీదు. కానీ శ్రావ్య, దీపక్ ప్రియాంక గార్డెన్ రెస్టారెంట్‌లో కలుస్తూ వుంటారు.

"ఓకే. థాంక్యూ ఫర్ ది ఇన్ఫర్మేషన్" అన్నాడు వివేక్.

000

"ఆర్ యూ మిస్టర్ దీపక్" ప్రియాంక గార్డెన్ రెస్టారెంట్‌లో కూర్చుని వున్న దీపక్ దగ్గరకు వస్తూ అడిగాడు వివేక్.

"యస్, మీరూ?"

"ఐ యామ్ వివేక్ ఫ్రం స్పెషల్ బ్రాంచ్" రజని కేసులో మిమ్మల్ని ఇంటరాగేట్ చెయ్యాలి. కమ్ విత్ మీ. మీరు నాతో సహకరిస్తారని నా హోప్. లేకపోతే ఏం జరుగుతుందో కూడా మీకు తెలుసు అనుకుంటా" సూటిగా చెప్పాడు వివేక్.

అతని ఠీవి, దర్పం, కంఠంలో కరుకుదనం చూసి అతని గురించి అంచనా వేయటానికి ప్రయత్నించాడు దీపక్. చివరికి వివేక్‌తో బయలుదేరాడు.

"మిస్టర్ దీపక్. మీరు చైన్‌స్మోకరా. ఇందాకటి నుండి ఆగకుండా స్మోక్ చేస్తున్నారు"

"నో నో. అలాంటిదేంలేదు. కానీ నాకు వెయిటింగ్ పరమ బోర్. చాలా చిరాకు. ఆ చిరాకును తగ్గించుకోవటం కోసం నేను కంటిన్యూయస్‌గా స్మోక్ చేస్తాను. ఎవరికోసమైన వెయిట్ చెయ్యాల్సివస్తే ఇలా స్మోక్ చేస్తూ వెయిట్ చేస్తాను. అది నా అలవాటు. ఇప్పుడు నేను నా ఫ్రెండ్ కోసం వెయిట్ చేస్తున్నాను"

"ఓహో. అతనికి రావద్దని మెసేజ్ ఇవ్వండి. మీరు నాతో వస్తున్నారు కదా"

"ఇట్సాల్ రైట్" అంటూ సెల్ బయటకి తీశాడు దీపక్.

000

ఆ మరునాడు వివేక్, హాస్టల్‌కు వెళ్లి రజని రూమ్ చెక్ చేశాడు. తనకి కావలసిన ఇన్ఫర్మేషన్ ఏమైనా దొరుకుతుందేమోనని. హాస్టల్ చుట్టుపక్కల, కాంపౌండ్ లోపల కూడా అణువణువు పరిశీలించాడు.

ఒకచోట అతనికి కావలసినది దొరికినది. ఒక చెట్టు పక్కగా పడివున్న 12 సిగరెట్ పీకలు. అవి అక్కడ పడేసి సుమారు 20 రోజులయినట్టుగా అంచనా వేశాడు వివేక్. 'లేడీస్ హాస్టల్‌లో సిగరెట్ పీకలా? ఒకవేళ అమ్మాయిలు ఎవరైనా కాల్చినా అంత చెట్టు చాటుకొచ్చి కాల్చవలసిన అవసరం... నో. ఇది ఎవరిదో, బయటవాళ్ల పనే' అంటూ తనలో తాను అనుకున్నాడు.

ఇంతలో అతని మనసులో దీపక్ మెదిలాడు. 'వెయిటింగ్ అంటే నాకు చిరాకు. అప్పుడు నేను స్మోక్ చేస్తాను' అన్న అతని మాటలు గుర్తొచ్చాయి. 'నళిని చెప్పిన దాని ప్రకారం రజని హత్య జరిగిన



రోజు దీపక్ హాస్టల్‌కి వచ్చాడు. అంటే రజనిని చంపటం కోసమే దీపక్ వెయిట్ చేశాడా? ఈ హత్య చేసింది దీపకేనా?' అతని మెదడు నిండా ఆలోచనలు నిండుకున్నాయి.

ఆ తర్వాత విశ్వనాథంను కలిశాడు వివేక్. "దీపక్ మీకు తెలుసా?" అడిగాడు.

"ఏ దీపక్. నాకు ఎవరూ తెలీదు" ఖచ్చితంగా చెప్పాడు విశ్వనాథం.

"మీ హాస్టల్‌కొచ్చి, రజని గురించి గొడవచేశాడు... అతను"

"నాకు పరిచయం లేదు'

"అతనే ఈ హత్య చేశాడని నా అనుమానం. మీరేమంటారు"

"ఈ హత్య ఎవరూ చేయలేదు అంటాను. ఇది దయ్యం వలన భయపడటం వలన జరిగింది" తన పాతపాటే అందుకున్నాడు విశ్వనాథం.

"దీపక్ హాస్టల్‌కొచ్చి అల్లరి చేసిన సంగతి మీరు పోలీసులకు ఎందుకు కంప్లయింట్ చేయలేదు? కనీసం రజని హత్య జరిగిన తర్వాత అయినా ఆ సంగతి మీరు పోలీసులకు ఎందుకు చెప్పలేదు?" సూటిగా ప్రశ్నించాడు వివేక్.

"అది అంత ముఖ్యమైన విషయం అని నాకు అనిపించలేదు."

"సరే. అవసరం అయితే మీరు స్టేషన్‌కు రావాలి" అంటూ లేచాడు వివేక్.

000

తన ఆఫీస్‌లో కూర్చుని ఆలోచిస్తున్నాడు వివేక్. అతని అనుమానం ఇద్దరి మీద ఉంది. 'దొరికిన సాక్ష్యం బట్టి చూస్తే దీపక్ ఈ హత్య చేసి వుండవచ్చు. అలాగే విశ్వనాథంకి ఇందులో పాత్ర ఉండి ఉండవచ్చు. దీపక్‌ను కాపాడాలని అతను ఎందుకు ప్రయత్నిస్తున్నాడు? అతని గురించి పోలీసులకు చెప్పవద్దని హాస్టల్ అమ్మాయిలకు ఎందుకు చెప్పాడు? ఇన్వెస్టిగేషన్‌కు అతను ఎందుకు సహకరించటం లేదు'

'ఒకవేళ దీపక్, విశ్వనాథం ఇద్దరూ కలిసి ఈ హత్య చేశారా? అందుకే విశ్వనాథం దయ్యం మీదకు నేరాన్ని తోయడానికి ప్రయత్నం చేస్తున్నాడా?' ఇలా సాగుతున్నాయి అతని ఆలోచనలు. చివరకి ఒక నిర్ణయానికి వచ్చినవాడిలా కుర్చీలో రిలాక్సయ్యాడు.

000

ఆ రోజు చాలా ఉత్సాహంగా ఉన్నాడు వివేక్. ఆఫీస్‌కు రాగానే ధనుష్‌ను పిలిచాడు.

"యస్‌సార్' అంటూ వచ్చాడు ఇన్‌స్పెక్టర్ ధనుష్.

"మీరు వెళ్లి దీపక్‌ను, విశ్వనాథంను తీసుకురండి. మనకి నేరస్తులు దొరికారు" అంటూ

డి.ఐ.జి. ఆఫీస్‌కు బయలుదేరాడు వివేక్.

000

డి.ఐ.జి. కాబిన్ అది. డి.ఐ.జి.కి ఎదురుగా కూర్చుని ఉన్నాడు వివేక్. డి.ఐ.జి. ఎవరితోనే ఫోన్లో మాట్లాడుతున్నాడు. రెండు నిమిషాలు గడిచిన తర్వాత ఫోన్ క్రెడిల్ చేసి వివేక్ వైపు చూశాడాయన.

"కంగ్రాచ్యులేషన్స్ మిస్టర్ వివేక్. కేవలం నెలరోజుల్లోనే ఈ మిస్టరీని మీరు ఛేధించగలిగారు. ఐ సిన్సియర్లీ ఎప్రిషియేట్ యూ. ఆల్ ది బెస్ట్"

"థాంక్యూ సార్" అంటూ విజయగర్వంతో బయటకి వచ్చాడు వివేక్.

000

రజని కేసులో తను తెలుసుకున్న నిజాలను పత్రికలకు తెలియచేయడం కోసం ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశాడు వివేక్. రజని హాస్టల్‌మేట్స్ కూడా అక్కడికి వచ్చారు. వారంతా చాలా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

ఇంతలో అక్కడికి వచ్చాడు వివేక్. అతనితోపాటు దీపక్, విశ్వనాథం కూడా అక్కడికి వచ్చారు. అందరి మొహాలలో టెన్షన్ కనబడుతోంది.

"లేడీస్ అండ్ జంటిల్మెన్. ఈ ప్రెస్ మీట్ ఎందుకు ఏర్పాటు చేయబడిందో మీకు తెలుసు. మిస్టరీగా మారిన రజని హత్యకేసు సాల్వ్ చేయబడింది. హంతకులు దొరికారు. ఇప్పుడు ఆ హంతకుడిని మీరు చూడబోతున్నారు"

"మిస్టర్ ధనుష్, ప్రొడ్యూస్ హిమ్" కంగుమంది అతని కంఠం. అప్పుడు లోపల నుండి తీసుకుని రాబడ్డాడు ఒక యువకుడు. సన్నగా, పొడుగ్గా ఉన్న అతని వయసు ముప్పై సంవత్సరాల లోపు ఉంటుంది. చూడడానికి చాలా అమాయకంగా ఉన్నాడు. అతను 'హంతకుడు' అంటే నమ్మశక్యంగా లేదు.

"ఇతనే రజనిని హత్య చేసిన హంతకుడు. నిజానికి అందరూ అనుకున్నట్టుగా దయ్యం లేదు. దయ్యం లాగా ఇతనే వేషం వేసుకుని రజనిని భయపెట్టి, చివరికి ఆమెను తలదిండుతో ఊపిరాడకుండా చేసి చంపాడు. అతని పేరు శామ్యూల్. హి ఈజ్ ఎ నోటెడ్ క్రిమినల్. పోలీసు రికార్డ్స్‌లో అతని పేరు ఇదివరకే చేర్చబడింది" నిశ్శబ్దంగా ఉన్న ఆ హాలులో అతని మాటలను జాగ్రత్తగా నోట్ చేసుకుంటున్నారు జర్నలిస్టులు.

"కానీ ఇతనికి రజనిని హత్య చేయవలసిన అవసరం" ఒక జర్నలిస్ట్ ప్రశ్నించాడు.

"డబ్బు. కేవలం డబ్బు. ఇతను కిరాయి హంతకుడు"

"అంటే రజని హత్య వెనుక ఇంకెవరి హస్తం అయినా ఉందా?"

"యస్. హత్య చేసింది ఇతనే. కానీ చేయించిన వ్యక్తులు వేరే ఉన్నారు. వారిని కూడా కొద్దిసేపట్లో మీకు పరిచయం చేస్తాను" అంటూ ఓరగా దీపక్ వంక చూశాడు వివేక్.

"సార్. మీ ఇన్వెస్టిగేషన్ ఎలా జరిగింది? మీరు హంతకులను ఎలా ట్రేస్ చెయ్యగలిగారు" ఇంకో జర్నలిస్ట్ అడిగాడు.

"అసలు ఈ కేసు ఇన్వెస్టిగేషన్ చాలా కష్టమయిన పని. ఎందుకంటే 'దయ్యం' ఈ హత్య చేసిందని హాస్టల్‌లో అంతా నమ్మారు. మా ఇన్వెస్టిగేషన్‌కు ఎవరూ సహకరించలేదు. కేసు క్లోజ్ చేయవలసిన పరిస్థితి వచ్చింది.

అయితే ఓ రోజు నళిని అనే అమ్మాయి నా దగ్గరకు వచ్చి దీపక్ గురించి చెప్పింది" అంటూ నళిని తనతో చెప్పిన విషయం చెప్పాడు వివేక్.

"దానితో నా అనుమానం దీపక్ మీదకు మళ్ళింది. నాకు హాస్టల్ కాంపౌండ్‌లో సిగరెట్ పీకలు దొరకటంతో నా అనుమానం మరింత బలపడింది. అలాగే ఇన్వెస్టిగేషన్‌కు సహకరించని విశ్వనాథాన్ని కూడా నేను అనుమానించాను. కానీ ఇంటారాగేషన్ తర్వాత ఎంక్వైరీ చేశాక వారిద్దరూ నిర్దోషులని తేలింది" అంటూ వారిద్దరి వంక చూశాడు వివేక్.

అప్పటిదాకా పాలిపోయినట్టుగా ఉన్న వారిమొహాలలో ఒక్కసారి ఆనందం, ఆశ్చర్యం కలిసి కనిపించాయి. చాలా రిలాక్స్‌డ్‌గా ఫీలయ్యారు.

"అంటే ఈ హత్య దీపక్ చేయలేదా?" నళిని అడిగింది.

"లేదు. అతను హత్య జరిగిన రోజు రాత్రి హాస్టల్‌కి వచ్చాడు. అయితే రజనిని చంపాలని కాదు, కేవలం ఆమెతో మాట్లాడాలని. అంతకు



ముందు రాత్రి తను చేసిన గొడవకు సారీ చెప్పాలని. అయితే అతను హాస్టల్ కాంపౌండ్‌లో వెయిట్ చేస్తున్న టైమ్‌లో, అతని సెల్‌కు అనుకోకుండా మెసేజ్ వచ్చింది. తన బెస్ట్‌ఫ్రెండ్‌కు యాక్సిడెంట్ అయి, సీరియస్‌గా ఉందని. దానితో తన ప్రయత్నం మానుకుని అతను తిరిగి వెళ్ళిపోయాడు. అతను వెళుతుంటే నళిని చూసి పొరబడింది. ఈ విషయాలను మేం ఎంక్వైరీలో కన్‌ఫర్మ్ చేసుకున్నాం'

"మరి విశ్వనాథంగారి సంగతి ఏమిటి?" మరో విలేఖరి ప్రశ్న.

"ఆయనకి ఈ హత్యతో ఎటువంటి సంబంధం లేదు. నిజానికి దయ్యమే ఈ హత్య చేసిందని ఆయన నమ్మకం. తన హాస్టల్ పేరు ప్రఖ్యాతులు ఎక్కడ తగ్గిపోతాయోనని ఆయన కంగారుపడ్డాడు"

"ఇంతకీ ఈ హత్య ఎవరు చేయించారు?" టెన్షన్ ఆపుకోలేకపోయింది నళిని. ఒక్కసారి అందరినీ చూశాడు వివేక్. అందరి వదనాలలో ఆత్రుత, టెన్షన్. హాలంతా నిశ్శబ్దంగా ఉంది.

"శ్రావ్య" ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ వచ్చింది ఆ మాట.

"శ్రావ్యనా, ఎందుకు? ఆమె ఎందుకు ఈ హత్య చేయించింది?" అందరిలో ఒకటే ఆశ్చర్యం. అక్కడున్న వారెవరూ ఈ విషయం ఊహించలేదు.

"యస్. శ్రావ్య. తనే ఈ హత్య చేయించింది" చెప్పాడు వివేక్.

"కానీ ఆ అవసరం శ్రావ్యకు ఏమిటి?" విశ్వనాథం అడిగాడు.

"ఉంది. రజని చనిపోతనే కానీ దీపక్ ఆమెకు దగ్గరవడు. యస్. దీపక్‌ను శ్రావ్య ప్రేమించింది. కానీ దీపక్ రజని వెంటపడ్డాడు. ఆమెను తప్ప ఇంకెవరినీ పెళ్లి చేసుకునే ఉద్దేశం అతనికి లేదు. కానీ అప్పటికే శ్రావ్య అతనిని గాఢంగా ప్రేమిస్తోంది. దీపక్ రజనిని ఇష్టపడటం ఆమె భరించలేకపోయింది. శ్రావ్య చిన్నప్పటి నుండి గారాబంగా పెరిగిన పిల్ల. అడిగింది లేదనకుండా అన్నీ ఆమెకు సమకూర్చబడ్డాయి. జీవితంలో ఆమె కోరుకున్నది ఏదీ ఆమెకు దక్కకపోవటం అంటూ జరగలేదు. ఒక్క 'దీపక్' విషయంలో తప్ప. చాలా పట్టుదల, మొండితనం కలిగిన శ్రావ్య ఈ విషయాన్ని అంత తేలికగా తీసుకోలేకపోయింది. అందుకే దీపక్‌ను పొందటానికి ఆమె ఎంతైనా తెగించాలని నిర్ణయించుకుంది. శ్రావ్య సహజంగా తెలివైన పిల్ల. తన తెలివితేటలు ఇలాంటి పనులకు ఉపయోగించకుండా ఉండే బాగుండేది" బాధగా



ధర్మాగ్రహం

# ఇదంతా 'షో' బిజినెస్







ఒకరి సంతకాన్ని మరొకరు పెట్టడం ఫోర్జరీ!

ఒకరి పరీక్షను మరొకరు రాయడం ఇంపర్సొనేషన్!! ఇవి నేరాలు... మనది కాని దాన్ని తెచ్చుకుని ఆ కాస్సేపు మన అవసరం తీర్చుకోవడం బాడుగ! అద్దెకి సైకిళ్లు, మడతమంచాలు, వి.సి.డి.లు, తెచ్చుకున్నట్టు అద్దెకు ప్రతిభను కొనుక్కొని ఇది మాదే అని ఇలాటిపనులతో మా జాతికి ఇన్‌స్పిరేషన్ వస్తుందని, ఇలాటి కార్యక్రమాలతో రాష్ట్రంలో క్రీడాస్ఫూర్తి పెరుగుతుందని అనుకూల పత్రికలు, ఛానెళ్లలో ఊదరగొట్టడమే ఇప్పుడు అసలైన జాతీయక్రీడ! కరువుతో జనం ఛస్తున్నారు. తాగడానికి నీళ్లు లేవు. పొలాలు ఎండిపోయాయి. కరెంటు చార్జీలు పెరిగిపోయాయి. ఎక్కడ చూసినా రాష్ట్రంలో ఆర్థిక అరాచకం తాండవిస్తోంది. ఈ పరిస్థితిలో 250 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని, ఈ 'షో' బిజినెస్‌కి పెట్టి ఎవర్ని ఉద్ధరించినట్టు? పైగా 'పాజిటివ్'గా వార్తలు రాయమని విలేకరులకు ఉచితసలహాలు!

ఇన్ని కోట్ల రూపాయలు మొదటినుంచి మనవాళ్లమీదే ఖర్చు పెట్టి గ్రామీణ స్థాయి నుంచి శిక్షణ ఇచ్చివుంటే ఈవాళ ఈ గతి పట్టేదికాదు. మనకి అన్నీ రెడీమేడ్ పరిష్కారాలు, విజయాలమీదే యావ... విజయం సాధించడం వెర్రిమాట. విజయాన్ని కొనడం నేటి బాట... ఇది ఏ రకంగా ఆంధ్రుల పేరు నిలుపుతుంది? ఇది బహిరంగా మ్యాచ్ ఫిక్సింగ్ కాదా?? జనం ఓ పక్కన ఆకలితో ఛస్తుంటే ఇలా డబ్బుతో కొనే పేరు ఎవరి కడుపు నింపుతుంది?

ఎన్టీఆర్ కేవలం యాక్టర్. చంద్రబాబునాయుడు డైరెక్టర్... తేడా అదే! ఎన్టీఆర్ తెలుగువాళ్ల ఆత్మాభిమానం కోసం ఎమోషనల్‌గా కృషి చేశారు. చంద్రబాబు దాన్ని కొనుక్కోవచ్చని నిరూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అనేది ఓ రాష్ట్రం కాదు. అదో కార్పోరేషన్. ప్రజాసేవ అనేది విధి కాదు. అదో వ్యాపారం. వ్యాపారాభివృద్ధికి ప్రకటనలు ఎంత అవసరమో ఇవాళ్టి ఈ కార్పోరేట్ ప్రభుత్వానికి ఇలాటి జాతీయక్రీడల 'షో' బిజినెస్ కూడా అంతే అవసరం. ఇందులో ఎటువంటి పబ్లిక్ ఇంట్రస్ట్ లేదు. ఈ విషయం ఏ సామాన్యుడిని అడిగినా చెబుతాడు.

వై.వి.ఎస్. శ్రీనివాస్, తుని

చెప్పాడతను.

"మరి దయ్యం సంగతి... అదే దయ్యం వేషం సంగతి" ఎవరో అడిగారు.

"దీపక్, రజనిమీద ప్రేమ పెంచుకుంటున్న సమయంలోనే రజని దయ్యాల గురించి ఛాలెంజ్ చేసి బరియల్ గ్రౌండ్‌కు వెళ్లింది. ఆ అవకాశం శ్రావ్య తేలికగా ఉపయోగించుకుంది. శామ్యూల్‌ను కలిసి అతనికి పథకం వివరించింది.

ఆ పథకం ప్రకారం శ్మశానంలో రజనిని భయపెట్టి, ఆమె స్పృహ కోల్పోయిన తర్వాత హాస్టల్ ముందు పడేశాడు శామ్యూల్. తర్వాత వారం రోజుల పాటు రజనిని భయపెట్టి, చివరికి ఆమెను హత్య చేశాడు. దయ్యం ఈ పని చేసిందని అందరూ నమ్మారు"

"కానీ శ్రావ్య మీద మీకు అనుమానం ఎందుకు కలిగింది" ఒక విలేఖరి ప్రశ్న.

"రజనికి దయ్యం కనిపించినా, శ్రావ్య తనకు కనబడలేదని చెప్పింది. ఒకవేళ నిజంగా అది దయ్యం అయి వుటే ఏదో ఒక సందర్భంలో శ్రావ్యకు కూడా కనిపించేదే. లేదా కనీసం శ్రావ్యను కూడా భయపెట్టేది. కానీ శ్రావ్యను ఆ దయ్యం ఏమీ చేయలేదు. పైగా రజని హత్య జరిగిన రోజు శ్రావ్య ఊళ్లో లేదు. స్నేహితురాలిని ఆ పరిస్థితిలో వదిలి ఊరు వెళ్లడంతో మాకు శ్రావ్య మీద అనుమానం కలిగింది.

నేను రజని రూం వెతకడానికి వెళ్లినపుడు, అనుకోకుండా శ్రావ్య డైరీ నా కంటపడింది. అందులో ఒక పేజీ చివరలో 'యస్. 56840' అని రాసి ఉంది. డైరీలో ఎక్కడా కనబడని కోడ్ లాంగ్వేజ్ అక్కడ ఉండటంతో నాకు అనుమానం కలిగింది. దానితో ఆమె సెల్‌ఫోన్‌కు వచ్చే కాల్స్‌ను ట్రాప్ చేశాం.

అనుకోకుండా ఒకరోజు శామ్యూల్ శ్రావ్యకి ఫోన్ చేసి డబ్బు అడిగాడు.

"నీకు ఇవ్వవలసిన డబ్బు ఎప్పుడో ఇచ్చేశాను. ఇంకా డబ్బు ఏమిటి?"

"నాకు డబ్బు ఇప్పుడు అవసరం పాపా. మర్యాదగా డబ్బు తెచ్చి ఇవ్వు. లేకపోతే మన సంగతి పోలీసులకు చెపుతా. దానివలన నాకు పెద్ద నష్టం లేదు. ఎందుకంటే నాకు జైలు జీవితం కొత్తకాదు. పైగా ఫుడ్‌కి, బెడ్‌కి లోటు ఉండదు. కానీ నీవు 'రియల్ కిల్లర్'వి. చంపింది నేను అయినా చంపించింది నువ్వు. నీ పరువు, ప్రతిష్ఠ ఆలోచించుకో" ఆఫ్ చేశాడు వివేక్. వాళ్లిద్దరి మధ్య జరిగిన సంభాషణ తాలుకూ టేప్ అది.

దానితో మేం శ్రావ్యను ఇంటరాగేట్ చేశాం. దాంతో తెలిసింది ఆమె 'రియల్ కిల్లర్' అని. ఆమెను రేపు కోర్టులో ప్రొడ్యూస్ చేస్తున్నాం" అంటూ ప్రెస్‌మీట్ ముగించాడు వివేక్.

జరిగింది నమ్మలేనట్టుగా భారంగా బయటకు అడుగులు వేశారు నళిని, దీపక్. 'ప్రేమ, ఆవేశం ఎంత పనైనా చేయిస్తాయి' తనలో తను గొణుక్కుంటూ బయటకి నడిచాడు విశ్వనాథం.

■